

తెలుగు దిన పత్రిక

# ప్రజా జ్యోతి

ప్రతి అక్షరం ప్రజల పక్షం

## నిజామాబాద్

ఆదివారం 10 మార్చి 2024 | పేజీలు 8



ప్రతి అక్షరం - ప్రజల కోసం

ప్రజాజ్యోతి

తెలుగు దినపత్రిక

జర్నలిస్టులు కావలెను

మీకు "రాసే దమ్ముందా...? అయితే రండి...

ఎవరికి కోమ్ముకాయకుండా నిజాన్ని నిర్భయంగా వార్తలు రాసే దమ్ముందా..? అయితే రండీ కలిసి పనిచేద్దాం.16 ఏళ్లుగా నిరంతరంగా ప్రజల గొంతుకై నడుస్తున్న "ప్రజాజ్యోతి" దిన ప్రతిక కుటుంబంలో పనిచేద్దాం ఎలాంటి టార్గెట్లు, ఒత్తిడి లేకుండా స్వేచ్ఛగా జర్నలిస్టుగా వెలుగొందుదాం.

- డిజిటల్ మిడియాలో ఎప్పటికప్పడు వార్తలను ప్రజల ముందు ఉంచుతుదాం.
- నిజామాబాద్ ఉమ్మడి జల్లా ప్రత్యేకం 12 పేజీలతో మీ ముందుకు వస్తుంది.

నిజామాబాద్, కామారెడ్డి ఉమ్మడి జిల్లాలోని అన్ని డివిజన్ స్థాయి, నిజామాబాద్ అర్బన్, నిజామాబాద్ రూరల్, బోధన్, ఆర్మూర్, బాన్సువాడ, జుక్కల్, ఎల్లారెడ్డి నియోజకవర్గ (ఆర్.సి) స్థాయి రిపోర్టర్లు కావలెను. నిజామాబాద్ సిటీ, నిజామాబాద్ కలెక్టరేట్, నిజామాబాద్ క్రైం, నిజామాబాద్ రూరల్, మోపాల్, ఇందల్వాయి, జక్రాన్‌పల్లి, వేల్పూర్, కమ్మర్‌పల్లి, ఏర్గట్ల, ముప్కాల్, మెండోరా, ఆర్మూర్ టౌన్, ఆర్మూర్ రూరల్, నవీపేట్, బోధన్ టౌన్, బోధన్ రూరల్, సాలూరా, వర్ని, పోతంగల్, మోస్రా, చందూర్ మండలాల్లో పనిచేయుటకు రిపోర్టర్లు కావలెను. వారి వారి అర్హతుల,అవగాహనను బట్టి గౌరవ వేతనం ఇవ్వబడును.

www.prajajyothinews.com www.epaperprajajyothinews.com

సంప్రదించవలసిన నెంబర్లు : ఎడ్ల సంజీవ్ బ్యూరో ఇంచార్జ్ నిజామాబాద్ ఉమ్మడి జిల్లా. సెల్: 9059330305


# విద్యా రంగాన్ని బలోపేతం చేయడమే ప్రభుత్వ లక్ష్యం





### బోధన్ శాసన సభ్యులు సుదర్శన్ రెడ్డి

### రెసిడెన్షియల్ పాఠశాలల భవనాలను వర్చువల్‌గా ప్రారంభించిన సీ.ఎం

### పాల్గొన్న జెడ్పి చైర్మన్, కలెక్టర్

**నిజామాబాద్ టౌన్, మార్చి 08, ( ప్రజా జ్యోతి) :** ఎంతో ప్రాధాన్యతతో కూడుకుని ఉన్న విద్యారంగాన్ని అన్ని విధాలుగా అభివృద్ధిపరుస్తూ బలోపేతం చేయడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి ముందుకెళ్తున్నారని బోధన్ శాసన సభ్యులు పి.సుదర్శన్ రెడ్డి అన్నారు. జిల్లాలో నూతనంగా నిర్మించిన ప్రభుత్వ రెసిడెన్షియల్ పాఠశాలల భవనాలను రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి శుక్రవారం సాయంత్రం వర్చువల్ గా ప్రారంభోత్సవాలు చేశారు. బోధన్ నియోజకవర్గంలోని రెంజల్ మండలం సాటాపూర్ సమీపంలో నిర్మించిన మైనారిటీ రెసిడెన్షియల్ బాలికల స్కూల్, కళాశాల భవనాన్ని, నిజామాబాద్ రూరల్ సెగ్మెంట్ పరిధిలోని మోపాల్ మండలం కంజర్ లో నిర్మాణం పూర్తి చేసుకున్న మహాత్మా జ్యోతిబాపులే బీ.సీ. సంక్షేమ బాలుర రెసిడెన్షియల్ స్కూల్ భవనాలకు ప్రారంభోత్సవాలు చేశారు. సాటాపూర్ లో జరిగిన ప్రారంభోత్సవ కార్యక్రమంలో జెడ్పి చైర్మన్ దాదన్నగారి విఠల్ రావు, బోధన్ ఎమ్మెల్యే

మిగతా 2లో..

# మత్తుకు యువత బానిస కావద్దు

- -గంజాయి మహమ్మారిని తరిమెద్దాం
- -గంజాయి నియంత్రణకు ప్రత్యేక చర్యలు
- -కల్తీ కల్లు తయారుచేస్తే కఠిన చర్యలు తప్పవు
- -అక్రమ మద్యం నియంత్రణకు గట్టిగా సరిహద్దు నిఘా

### ఆర్మూర్ ఎక్సైజ్ సీఐ స్టీవెన్ సన్




**నిజామాబాద్ , మార్చి 08, ( ప్రజా జ్యోతి) :** యువత మత్తు పదార్థాలకు గంజాయి మహమ్మారికి బానిస కావొద్దని ఆర్మూర్ ఎక్సైజ్ శాఖ సీఐ స్టీవెన్ సన్ పేర్కొన్నారు. శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ నేటి సమాజాన్ని పట్టిపీడిస్తున్న మహమ్మారి గంజాయి అని గంజాయి నియంత్రణకు ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుంటుందని ఆయన పేర్కొంటూ పట్టణాల్లో పల్లెల్లో పాకిన గంజాయి మహమ్మారి నియంత్రణకు ప్రజల సహకారం అవసరమని ఆయన అన్నారు. గంజాయి సేవించినట్టు, విక్రయించినట్లు తెలిస్తే సమాచారం ఇవ్వాలన్నారు. గంజాయిని సమాజం నుంచి తరిమి వేసేందుకు ఎక్సైజ్ శాఖ పటిష్టమైన చర్యలు తీసుకుంటుందని ఈ సందర్భంగా పేర్కొన్నారు.. గంజాయి ఇతర మత్తు పదార్థాలను యువతకు దరిచేరకుండా ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో పూర్తిస్థాయి నిఘాలు ఏర్పాటు చేసి కేసులు నమోదు చేస్తున్నామని చెప్పారు.

**కల్తీ కల్లు తయారుచేస్తే కఠిన చర్యలు**

గ్రామాల్లో పట్టణాల్లో కల్తీకల్లు తయారీ పై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశామని ఎక్సైజ్ సీఐ పేర్కొన్నారు . కల్తీ కల్లు తయారీదారులు ప్రజల జీవితాలతో ఆడుకోవద్దని ఆయన హితవు పలికారు. లైసెన్స్ లేని కల్లుకి కార్మికులు లైసెన్స్ లు పొందాలని సూచిస్తూ సహజసిద్ధమైన

మిగతా 2లో..

## ప్రజాతంత్ర విప్లవ యోధుడు కామ్రేడ్ రాయల సుభాష్ చంద్రబోస్




**నిజామాబాద్ టౌన్, ప్రజా జ్యోతి**

భారత విప్లవ పోరాట యోధుడు కామ్రేడ్ రాయల సుభాష్ చంద్రబోస్ 8వ వర్ధంతి సందర్భంగా CPI (ML) మాస్ లైన్ (ప్రజాపంథా) నిజామాబాద్ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో ఎన్.ఆర్ భవన్, కోటగల్లీలో విప్లవ నివాళి అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా సీపీఐ (ఎం.ఎల్) మాస్ లైన్ (ప్రజాపంథా) జిల్లా కార్యదర్శి వనమాల కృష్ణ మాట్లాడుతూ... ప్రజాతంత్ర విప్లవ స్వాప్నికుడు కామ్రేడ్ రాయల సుభాష్ చంద్రబోస్ అని అన్నారు. పీడిత ప్రజల విముక్తి కోసం, ప్రజాపంతా నిర్మాణం కోసం 43 సంవత్సరాల సుదీర్ఘ జీవితాన్ని అజ్ఞాతంలో గడిపారన్నారు. కామ్రేడ్ రవన్న జీవితం కమ్యూనిస్టులకు స్ఫూర్తిదాయకమన్నారు. దేశంలో ఒక ప్రక్క నిరుద్యోగం, పేదరికం, అసమానతలతోపాటు, సకల రంగాలలో సంక్షోభాలు ఎదురవుతున్నాయన్నారు. మరోప్రక్క మత ఉన్మాదం, మత విద్వేషం కట్టలు తెంచుకుని ప్రజల మీద స్వైర విహారం చేస్తున్నదన్నారు. ప్రగతి నిరోధక,

మిగతా 2లో..

## శివరాత్రి పండుగ పురస్కరించుకుని పోచారం కుటుంబ సభ్యులు ప్రత్యేక పూజా కార్యక్రమాలు.

### మహా అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న ఆలయ ధర్మకర్త పోచారం కుటుంబ సభ్యులు.





**నసురుల్లాబాద్ :మార్చి 9, ప్రజా జ్యోతి,** దబాన్సువాడ నియోజకవర్గంలోని, కామారెడ్డి జిల్లా, నసురుల్లాబాద్ మండల పరిధిలోని దుర్కి గ్రామ శివారులో గల శ్రీ సోమలింగేశ్వర ఆలయం లో మహా శివరాత్రి

మిగతా 2లో..

## మత్తుకు యువత బానిస కావద్దు

(మొదటిపేజీ తరువాయి..)

కల్లు ప్రజలకు అందించాలన్నారు.మందు కలిపిన కల్లు వల్ల ఎన్నో అనర్థాలు జరుగుతున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.

***అక్రమ మద్యం రవాణాపై గట్టిగా సరిహద్దు నిఘా***

అక్రమంగా జిల్లాలోకి వచ్చే మద్యం రవాణాపై గట్టిగా ఏర్పాటు చేశామని అన్నారు.. పక్క రాష్ట్రాల నుంచి మద్యం రవాణా జరగకుండా చెక్ పోస్టు సరిహద్దులలో నిఘాని పెంచి ఎప్పటికప్పుడే కేసులు నమోదు చేసి చర్యలు చేపడుతున్నామని ఆయన పేర్కొన్నారు. ఇప్పటివరకు 25 కేసులు నమోదుచేసి 20 లీటర్ల ఐ డి ,80కేజీ జగ్గరీ నవశగరం (పటిక ) (600)లీటర్స్ సిఎచ్ టోడ్డి ,దేశిదారు 04 లీటర్స్ , డ్రై గంజాయి అండ్ హీరో గ్లామర్ బైక్ సీజ్ చేసినట్లు తెలిపారు . ఆర్మూర్ పరిధిలో గడిచిన 70 రోజుల్లో కల్తీ కల్లు మద్యం రవాణా తదితర విషయాల్లో 25 కేసులను నమోదు చేశామని ఎక్సైజ్ సీఐ స్టీవెన్ సన్ పేర్కొన్నారు. గత జనవరి నుంచి ఈ నెల వరకు 03 కల్తీకల్లు కేసులు , 13 టోడ్డి సాంపిల్స్ ,నమోదు చేసి సదరు వ్యక్తులపై కేసులు పెట్టామని అన్నారు.అలాగే 8సారా,అక్రమ మద్యం ఒక కేసు,కల్లు దుకాణలపై 3కేసులు,కల్లు నమూనాల కేసులు13 అక్రమాద్యం ఒక కేసు మొత్తంగా 27 కేసులు నమోదు చేశామని అన్నారు.80 లీటర్ల వాష్ ఐ డి ని ద్వ%శీ%సం చేశామని 80కిలోల బెల్లం పట్టుకొన్ కేసులు నమోదు చేశామని ఆయన పేర్కొన్నారు. అంతేకాకుండా 270 గ్రాముల గంజాయిని పట్టుకొని కేసు నమోదు చేశామన్నారు గంజాయి రవాణా చేస్తున్న వ్యక్తిపై కేసు నమోదు చేసి ఒక బైకును స్వాధీనం చేస్తున్నామని పేర్కొన్నారు.

***325 మందిని బైండోవర్ చేసాం***

కల్తీ కల్లు గంజాయి అక్రమ మద్యం రవాణా పలు అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతున్న 325 మందిని బైండ్ ఓవర్ చేసామని ఎక్సైజ్ సిఐ స్టీవెన్సన్ పేర్కొన్నారు. ఈ సంఘటనకు సంబంధించిన వ్యక్తులను రెండు లక్షల జరిమానా విధించినట్లు పేర్కొన్నారు. రెండేళ్ల వరకు ఎలాంటి కేసులు పాల్గొనవద్దని గట్టిగా హెచ్చరికలు జారీ చేశామని ఆయన అన్నారు. గంజాయి కల్తీకల్లు అక్రమ మద్యం రవాణా పై ఉక్కు పాదం మోపుతామని హెచ్చరించారు. ప్రజల సహకారంతోనే గంజాయిని అక్రమమద్యాన్ని నివారించవచ్చని ఆయన పేర్కొన్నారు.

## శివరాత్రి పండుగ పురస్కరించుకుని పోచారం కుటుంబ సభ్యులు ప్రత్యేక పూజా కార్యక్రమాలు.

(మొదటిపేజీ తరువాయి..)

పర్వదినం పురస్కరించుకొని ఆలయం వద్ద శనివారం రోజున ఆలయ ధర్మకర్త పోచారం శ్రీనివాస్ రెడ్డి కుటుంబ సభ్యులు మహా అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ అన్నదాన ఈ కార్యక్రమానికి మహాశివరాత్రి సందర్భంగా ఆలయంలోని అపరమ శివునిక పోచారం శ్రీనివాస్ రెడ్డి– పుష్ప దంపతులు, అతని కుమారులు రాష్ట్ర యువ నాయకులు పోచారం సురేందర్ రెడ్డి ముందుగా శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అభిషేకాలు, అర్చనలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు పోచారం శ్రీనివాస్ రెడ్డి కుటుంబ సభ్యులకు శాలువా, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ప్రతి యేడు మాదిరిగా మహారాష్ట్ర, కర్ణాటక, ఒరిస్సా, తో పాటు జిల్లాలోని ఆయా మండలాల, ఇతర జిల్లాల ప్రజలు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త పోచారం శ్రీనివాస్ రెడ్డి కుటుంబ సభ్యులు, స్థానిక ప్రజా ప్రతినిధులు, ఆలయ కమిటీ భక్తులు పాల్గొన్నారు. అన్నదాన కార్యక్రమం లో భారీ ఎత్తున భక్తులు అధిక సంఖ్యలో వచ్చి విజయవంతం చేశారు. మహారాష్ట్ర, కర్ణాటక, ఉమ్మడి జిల్లాల ప్రజలు భారీ ఎత్తున పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో. స్థానిక గ్రామ మాజీ సర్పంచ్ దుర్గం శ్యామల – శ్రీనివాస్, మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ దుర్గం మహేష్, గ్రామ పెద్దలు, గ్రామస్తులు, ఆలయ కమిటీ సభ్యులు, శివ భక్తులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# విద్యా రంగాన్ని బలోపేతం చేయడమే ప్రభుత్వ లక్ష్యం

(మొదటిపేజీ తరువాయి..)

పి.సుదర్శన్ రెడ్డి, కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు, రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహేర్ బిన్ హందాన్ తదితరులు పాల్గొనగా, కంజర్ లో జరిగిన ప్రారంభోత్సవ కార్యక్రమంలో నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే ఆర్.భూపతి రెడ్డి పాల్గొన్నారు. జెడ్పి చైర్మన్, కలెక్టర్, ఎమ్మెల్యేలు భవన సముదాయంలోని వివిధ విభాగాలను లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ, మహిళా దినోత్సవం రోజున మైనారిటీ రెసిడెన్షియల్ బాలికల కళాశాల/పాఠశాల భవనాన్ని ప్రారంభించుకోవడం ఎంతో సంతోషం కలిగించిందన్నారు. విద్యా వ్యవస్థను పటిష్టపర్చడం ద్వారా విద్యార్థులకు చక్కటి భవిష్యత్తును అందించాలనే కృత నిశ్చయంతో ప్రభుత్వం ఉందన్నారు. ప్రభుత్వ విద్యా సంస్థలు, వసతి గృహాలన్నీ సొంత భవనాల్లో కొనసాగాలనే సంకల్పంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆ దిశగా కృషి చేస్తున్నారని చెప్పారు. తమ ప్రభుత్వం ఏర్పడిన 80 రోజుల వ్యవధిలోనే సుమారు 30 నుండి 35 వేల వరకు ఉద్యోగాలు భర్తీ చేశారని, అందులో అధ్యాపకుల నియామకాలు సైతం చేపట్టడం జరిగిందని గుర్తు చేశారు. ప్రభుత్వ ఆశయానికి అనుగుణంగా విద్యార్థులు ఆధునిక సాంకేతికతను అందిపుచ్చుకుని ఉద్యోగ, ఉపాధి అవకాశాలను మెరుగుపర్చుకునేలా వారికి నాణ్యమైన విద్యను బోధించాలని ఉపాధ్యాయులకు హితవు పలికారు. విద్యార్థులు కూడా ప్రభుత్వం కల్పిస్తున్న సదుపాయాలతో చక్కగా చదువుకుని ఉన్నత స్థానాలను అధిరోహించాలని ఉద్బోధించారు. ఈ సందర్భంగా మైనారిటీ బాలికల రెసిడెన్షియల్ పాఠశాల, కళాశాలకు తన నియోజకవర్గ నిధుల నుండి 25 కంప్యూటర్లను సమకూరుస్తానని ఎమ్మెల్యే ప్రకటించారు. విద్యార్థుల్లో విజ్ఞానాన్ని పెంపొందించేందుకు దోహదపడే పుస్తకాలను సైతం అందుబాటులో ఉంచేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అన్ని వసతులతో నూతనంగా అందుబాటులోకి వచ్చిన భవన సముదాయంతో విద్యార్థులు మరింత మెరుగైన ఫలితాలు సాధించేలా బోధన జరపాలని అధ్యాపకులకు సూచించారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ రాజాగౌడ్, జెడ్పి వైస్ చైర్ పర్సన్ రజిత యాదవ్, జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారిణి కృష్ణవేణి, ఆర్.సీ.ఓ బషీర్, వహీద్, మైనారిటీ రెసిడెన్షియల్ కళాశాల ప్రిన్సిపాల్ ఆర్షియా, వహీద్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాతంత్ర విప్లవ యోధుడు కామ్రేడ్ రాయల సుభాష్ చంద్రబోస్

(మొదటిపేజీ తరువాయి..)

సంకుచిత భావజాలం మనుషులను ఉన్మాదులుగా మార్చుతున్నదన్నారు. తిండి మీద, కట్టుబాట్ల మీద, స్వేచ్ఛా హక్కుల మీద, భావ ప్రకటనల మీద ఆంక్షలు, నిషేదాజ్ఞలను విధిస్తున్నదన్నారు. మొత్తంగా స్వాతంత్రోద్యమం రూపొందించుకున్న రాజ్యాంగాన్నే ధ్వంసంచేసి, మనువాద రాజ్యాంగ నిర్మాణానికి ఏర్పాట్లు జరుగుతున్నాయన్నారు. విద్య, సంస్కృతి, చరిత్ర, వివిధ పౌర ప్రజాస్వామిక సంస్థలనూ, వ్యవస్థలనూ మొత్తం కాషాయీకరించి జర్మనీ తరహా నాజీయిజంను దేశంలో తీసుకవచ్చే యత్నాలు వేగంగా జరుగుతున్నాయన్నారు. ప్రధాన మీడియా, సోషల్ మీడియాల నుంచి న్యాయ వ్యవస్థ దాకా అన్ని వ్యవస్థలను మోడీ ప్రభుత్వం నియంత్రిస్తున్నదన్నారు. అదానీ, అంబానీ లాంటి కొద్దిమంది కార్పొరేట్ల, అమెరికా లాంటి సామ్రాజ్యవాదుల బడా పెట్టుబడి, ఫైనాన్స్ క్యాపిటల్తో మోడీ, షాల పాలన దేశంలో ఫాసిజానికి బాటలు పరిచిందన్నారు. ఈ స్థితిలో ఫాసిస్టు వ్యతిరేక పోరాటం ప్రతీ ప్రజాస్వామికవాది, లౌకికవాది, కమ్యూనిస్టుల కర్తవ్యం కావాలన్నారు. దేశ భక్తియుత శక్తులతో, ప్రజాస్వామికవాదులతో ఫాసిస్టు వ్యతిరేక పోరాట కర్తవ్యాలను నిర్దేశించుకుని ఐక్య పోరాటాలు నిర్మిద్దామన్నారు. అదే కామ్రేడ్ రాయల సుభాష్ చంద్రబోస్ కు నిజమైన నివాళి అని అన్నారు. ఈ కార్యక్రమంలో CPI(ML) మాస్ లైన్ (ప్రజాపంథా) రాష్ట్ర నాయకులు కే.యాదగిరి, డివిజన్ కార్యదర్శి ఎం.వెంకన్న, సహాయ కార్యదర్శి సీ.హెచ్ సాయగౌడ్, నగర కార్యదర్శి ఎం.సుధాకర్, జిల్లా నాయకులు రాజేశ్వర్, మోపాల్ మండల కార్యదర్శి డి.గంగమల్లు, పీవైఎల్ జిల్లా ఉపాధ్యక్షులు సాయిబాబా, ఐ.ఎఫ్.టీ.యు జిల్లా నాయకులు లింగం, సాయిరెడ్డి, వివిధ ప్రజాసంఘాల నాయకులు భాస్కర స్వామి, లలిత, లింగం, గంగారం, గంగాధర్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## అభయ బసవేశ్వర ఆలయంలో ప్రత్యేక పూజలు



**కోటగిరి, మార్చి 9, ప్రజాజ్యోతి:** కోటగిరి మండల కేంద్రంలోని పోచారం కాలనీ లోని శ్రీ అభయ బసవేశ్వర ఆలయంలో మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని ఉపవాస దీక్షతో శనివారం ఉదయం శివనాధునికి పంచామృతాలతో అభిషేకం నిర్వహించి పూలమాలలు వేసి పండ్లు నైవేద్యం సమర్పించి ఘనంగా ప్రత్యేక పూజలు శనివారం నిర్వహించారు ఈ సందర్భంగా శివరాత్రి పర్వదినాన్ని ఉపవాసం తో ఉన్న భక్తులందరికీ అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా కాలనీలోని భక్తులందరూ అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి తీర్థ ప్రసాదాలను తీసుకున్నారు ఈ కార్యక్రమంలో కాలనీలోని మహిళా మణులు శివ భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## సంతలో ద్విచక్ర వాహనం చోరి

రెంజల్ ప్రజా జ్యోతి మార్చ్ 09 : రెంజల్ మండలంలోని సాటాపూర్ సంతలో శనివారం ద్విచక్ర వాహనం చోరీకి గురైనట్లు బాధితుడు ఫిర్యాదు చేసినట్లు పోలీసులు తెలిపారు. సంతకు వచ్చిన నీలా గ్రామానికి చెందిన నాగరావ్ తన టీవీఎస్ ఎక్సెల్ ను లాక్ వేసి సంత చేసుకొని వచ్చి చూసిన, టీవీఎస్ కనిపించకపోవడంతో సంతలో వెతికిన కనిపించలేదని పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేపట్టారు. గత రెండు రోజుల క్రిందట కూడా నీలా గ్రామానికి చెందిన వ్యక్తి ద్విచక్ర వాహనం చోరీకి గురైనట్లు స్థానికులు తెలిపారు. ఇటువంటి సంఘటనలు జరుగుతున్న పోలీసులు పట్టించుకోవడంలేదని ప్రయాణికులు వాపోయారు.

## అన్నదాన కార్యక్రమం



**మాక్లూర్,ప్రజాజ్యోతి,మార్చి 09**

మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని శివలయాల వద్ద అన్నదాన కార్యక్రమాలను ఆలయ కమిటీ మరియు గ్రామ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు.మాక్లూర్ మండలం గుంజీలి,గొట్టుముక్కల గ్రామాలలో మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని ఉపవాస దీక్షలతో భక్తులు, భక్తిశ్రద్ధలతో పూజా కార్యక్రమాలను నిర్వహిస్తూ ఉదయం నుండి శివాలయంలో లింగోద్భర శివునికి పంచామృతం అభిషేకలను చేపట్టారు.శివాలయంలో మహా శివ లింగానికి అన్నంతో శివరూపాన్ని ఏర్పాటు చేసి, భక్తుల సౌకర్యార్థం మేరకు అన్న ప్రసాదాల వితరణ కార్యక్రమాలను చేపట్టారు. ఆలయాల వద్ద భక్తుల సౌకర్యార్థం మేరకు త్రాగునీటి వసతి,భోజనాలను గ్రామాభివృద్ధి కమిటీ,ఆలయ కమిటీ ఆధ్వర్యంలో చేపట్టారు.ఈ కార్యక్రమంలో మహిళలు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# కాంగ్రెస్ నాయకుల సంబరాలు.



**రుద్రూర్, మార్చ్ 9 (ప్రజా జ్యోతి) :**
జహిరాబాద్ పార్లమెంట్ అభ్యర్థిగా సురేష్ కుమార్ షేట్కార్ కు టికెట్టు ఖరారు అయిన నేపథ్యంలో హర్షం వ్యక్తం చేస్తూ రుద్రూర్ మండల కేంద్రంలోని బస్టాండ్ ప్రాంగణంలో శనివారం రుద్రూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తోట అరుణ్ కుమార్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు టపాకాయలు పేల్చి, ఒకరినొకరు స్వీట్లు పంచుకుంటూ ఘనంగా సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు తోట అరుణ్ కుమార్, కిసాన్ కేత్ అధ్యక్షులు అడప సాయిలు, తీగుళ్ల రాజా వర ప్రసాద్ లు మాట్లాడుతూ.. గతంలో సురేష్ కుమార్ షేట్కార్ ప్రజలకు ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేశారని వారు గుర్తు చేశారు. ఆయనకు జహిరాబాద్ పార్లమెంట్ టికెట్ ఖరారు కావడం హర్షించదగిన విషయమన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు నడిపింటి నగేష్, పార్వతి ప్రవీణ్, కర్క అశోక్, కుర్మాజీ సాయిలు, మాశెట్టి శ్రీనివాస్, నిస్సార్, సయ్యద్ ముల్తాని, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు...



**రుద్రూర్, మార్చ్ 9 (ప్రజా జ్యోతి) :**
మహా శివరాత్రి సందర్భంగా రుద్రూర్ మండల కేంద్రంలోని శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి ఆలయంలో శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. మహాశివరాత్రి రోజున భక్తులు ఉపవాస దీక్షలు చేపట్టారు. శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయం, శ్రీ వీరభద్ర స్వామి ఆలయం, శ్రీ భక్త మార్కెండేయ స్వామి ఆలయంలో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించి, ఈరోజు ఉపవాస దీక్షలను విరమింప చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ పూజారి రాజేశ్వర్ అప్ప, శివ అప్ప, యువరాజ్ అప్ప, పట్కరి శివ, కటికే రామ్ రాజ్, రమణ గౌడ్, ఆలయకమిటీ సభ్యులు, మహిళలు, చిన్నారులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# సిపిఐ ఎమ్మెల్యే పై బిజెపి తప్పుడు ఆరోపణలు ఉపసంహరించుకోవాలి

**కోటగిరి, మార్చి 9, ప్రజా జ్యోతి,**
కోటగిరి మండల కేంద్రంలో ఏఐటీయూసీ-సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో శనివారం పత్రిక విలేకరుల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి వై. ఓమయ్య, సిపిఐ బాన్సువాడ నియోజకవర్గ కార్యదర్శి దుబాస్ రాములు, కోటగిరి మండల కార్యదర్శి విఠల్ గౌడ్, నాయకులు రాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి వై. ఓమయ్య మాట్లాడుతూ నేషనల్ హెల్త్ మిషన్ లో పనిచేస్తున్న రెండవ ఏఎన్ఎంలు, ఇతర విభాగాలలో పనిచేస్తున్న ఉద్యోగులకు సంబంధించిన వేతనాలు ఇతర సౌకర్యాల కోసం కేంద్ర ప్రభుత్వంవిడుదల చేయాల్సిన బడ్జెట్ను విడుదల చేయకపోవడంతో రాష్ట్ర ప్రభుత్వం మూడు నెలలుగా ఉద్యోగులకు చెల్లించాల్సిన వేతనాలను చెల్లించలేదు. వేతనాలతో పాటు పిఆర్సి బకాయిలు రెండవ ఏఎన్ఎం లకు ఆరు నెలలు ,ఇతర ఉద్యోగులకు ఏడు నెలలకు సంబంధించిన బకాయి డబ్బులు రావలసి ఉన్న సందర్భంగా ఏఐటీయూసీ విజ్ఞప్తి మేరకు సిపిఐ పార్టీ శాసనసభ పక్ష నాయకులు కూనంనేని సాంబశివరావు గారు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి



రేవంత్ రెడ్డి కి ఈ రాష్ట్రంలో ఉన్న 17వేల మంది ఎన్హెచ్ఎం ఉద్యోగులు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో, గ్రామీణ ప్రాంతాల్లో నిత్యం ప్రజల మధ్య ఉంటూ ప్రజలకు ఎటువంటి అనారోగ్యాలు వచ్చిన, ప్రభుత్వం ఏ సర్వే కార్యక్రమాలు నిర్వహించిన వాటిని విజయవంతం చేస్తూ రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలకు మంచి పేరు తీసుకొస్తున్నటువంటి ఉద్యోగులకు రెగ్యులర్గా వేతనాలు చెల్లించాలని కేంద్ర ప్రభుత్వం నుంచి రావలసిన గ్రంటును మాట్లాడితే తెప్పించుకోవాలని లేఖ రాస్తే, ఆ లేఖను తప్పుపట్టినటువంటి బిజెపి రాష్ట్ర కార్యదర్శి ప్రకాష్ రెడ్డి ఎమ్మెల్యే పట్ల అనుచిత వ్యాఖ్యలు చేయడం సరైనది కాదన్నారు. బిజెపి నాయకత్వానికి ఉద్యోగుల పట్ల చిత్తశుద్ధి ఉంటే రాష్ట్రానికి రావలసిన గ్రాంట్ ను తీసుకు వచ్చిన తర్వాత మాట్లాడాలని హితవు రాష్ట్రంలో కేంద్ర మంత్రి ఉన్న తెలంగాణ రాష్ట్రానికి ఒరిగిందేమీ లేదన్నారు. తమ తప్పులను కప్పిపుచ్చుకోవడానికి ఎదుటి వారిపై నిందలు మానుకోవాలని లేదా బిజెపి రాష్ట్ర కార్యాలయం ముట్టడి చేస్తామని, నాయకులను గ్రామాల్లో తిరుగనివ్వమని హెచ్చరించారు. దేశం అభివృద్ధి చెందిందని ప్రగల్బాలు పలికే మోడీ నేషనల్ హెల్త్ మిషన్ కు సంబంధించిన 40 శాతం నిధులను బిజెపి అధికారంలో ఉన్న ఐదు రాష్ట్రాలకు మాత్రమే మళ్ళించి ఇతర రాష్ట్రాలకు నయా పైసా కేటాయించకపోయినా బీజేపీ ఎంపీలు మంత్రులు నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తూ. ప్రజా సమస్యలపై మాట్లాడుతున్న కమ్యూనిస్టు పార్టీ నాయకులను టార్గెట్ చేస్తే పుట్టగతులు ఉండవు అన్నారు.

# గోదావరిలోయ ప్రతిఘటన యోధుడు కామ్రేడ్ రవన్న

**-జనతా ప్రజాతంత్ర విప్లవ సాధనే కామ్రేడ్ రవన్నకు ఘననివాళి**

**సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ (ప్రజాపంథా) రాష్ట్ర నాయకులు పి. రామకృష్ణ.**

**సిరికొండ, మార్చ్ 09 (ప్రజా జ్యోతి) శ్రీనివాస్**
గోదావరిలోయ ప్రతిఘటన యోధుడు కామ్రేడ్ రవన్న అని, ఆయన ఆశయం అయిన జనతా, ప్రజాతంత్ర విప్లవం సాదించిన రోజే కామ్రేడ్ రవన్నకు నిజమైన నివాళి అర్పించిన వాళ్ళం అవుతామని సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ (ప్రజాపంథా) రాష్ట్ర నాయకులు పి. రామకృష్ణ పేర్కొన్నారు. శనివారం సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ కేంద్రకమిటీ సభ్యులు, రాష్ట్ర కార్యదర్శి రాయల. సుభాష్ చంద్రబోస్ (రవి) 8వ, వర్ధంతి సభను సిరికొండలోనీ పార్టీ కార్యాలయంలో సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ సిరికొండ మండల కమిటీ కార్యదర్శి ఆర్. రమేష్ అధ్యక్షతన నిర్వహించారు. సభకు ముందు రాయల సుభాష్ చంద్రభోస్ (రవి) చిత్రపటానికి పూలమాలలు వేసి,2నిమిషాలు మౌనం పాటించి నివాళులు అర్పించారు. ఈ సందర్బంగా కార్యకర్తలను ఉద్దేశించి ఆయన పాల్గొని మాట్లాడుతూ... ఆదివాసుల విముక్తి కోసం ఆదివాసులకు భూమిపై హక్కు కల్పించడం కొసం 40 సంవత్సరాలు అజ్ఞాత జీవితంలో అనేక పోరాటాలు నిర్వహించిన గొప్ప విప్లవ యోధుడు కామ్రేడ్ రవన్న అని, అడివి ఉద్యమాన్ని, మైదాన ప్రాంత ఉద్యమాన్ని సమన్వయం పరుస్తూ పేద ప్రజల విముక్తి కోసం తమ రక్తాన్ని ధారబోసినటువంటి గొప్ప వ్యక్తి అన్నారు. కార్మిక వర్గ పోరాటాలు కూడా



కార్మికుల శ్రమను ఏ విధంగా పెట్టుబడిదారులు ధొచుకుంటున్నారో అనే విషయాలను కూడా సంక్షిప్తంగా కార్యకర్తలకు చెప్పి, వాళ్ళను కూడా చైతన్యం పరిచినటువంటి గొప్ప వ్యక్తి కామ్రేడ్ రవన్న అని, ఆయన ఆశయాలు ముందుకు తీసుకెళ్లాలంటే సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ ప్రజా ఉద్యమాల ద్వారానే, కార్మిక వర్గ పోరాటాల ద్వారానే ఈ వ్యవస్థ మార్పు చెందుతుందని భావించిందో, అదే భావనలో కూడా ఈరోజు సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ పార్టీ పనిచేస్తున్నది కామ్రేడ్ రావన్న లక్ష్యాలు ఆశయాలు నేరవెరలంటే ప్రతి కార్యకర్త ప్రజాసమస్యలపై నిరంతరం పని చేయాలని కార్మిక వర్గం కూడా పార్టీ సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ కార్యకర్తలు కూడా నిత్యం ప్రజల్లో ఉండి ప్రజా సమస్యలపై పోరాటాలు నిర్వహించినపుడు మాత్రమే రవన్న ఆశయాలను ముందుకు తీసుకెళ్లిన నాడే అయనకు నిజమైన నివాళులర్పించినట్లు అని వారన్నారు.
ఈ కార్యక్రమంలో సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ ఆర్మూర్ డివిజన్ నాయకులు, పివైఎల్ జిల్లా అధ్యక్షులు ఎండి.అనీస్, ఆర్. దామోదర్, ఎం. లింబాద్రి, డి. సాయిరెడ్డి, మండల నాయకులు ఈ. రమేష్,బి. సర్పంచ్ సాయిలు, ఎల్. నరేష్, జె. రాజ్ కిషోర్,Sk. బబ్లు, టి. రామన్న,ఓ.నాగన్న, జి. బాబురావు తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీ పార్టీ అధ్వర్యంలో ప్లకార్డుల ప్రదర్శన...



**రుద్రూర్, మార్చ్ 9 (ప్రజా జ్యోతి) :**
రుద్రూర్ మండల కేంద్రంలోని బస్టాండ్ ప్రాంగణంలో శనివారం బిజెపి పార్టీ ఆధ్వర్యంలో నేను మోడీ కుటుంబ సభ్యుడని బిజెపి నాయకులు ప్లకార్డులు ప్రదర్శించారు. లోక్ సభ ఎన్నిల సన్నాహంగా, నేను కుటుంబ సభ్యుడని, పీర్ ఎక్ బార్ మోడీ సర్కార్, అబ్ కి బార్ 400 పార్ అని నినాదాలు చేశారు. ఈ సందర్బంగా బీజేపీ రుద్రూర్ మండల అధ్యక్షులు హరికృష్ణ మాట్లాడుతూ.. మోడీ తనకంటూ కుటుంబం లేదని, దేశమే తన ఇల్లు అని, దేశ ప్రజలే తన కుటుంబికులు అని అన్నారు. నేను కూడా మోడీ కుటుంబ సభ్యుడినే అని, రాబోయే పార్లమెంట్ ఎన్నికలలో బీజేపీ 400సీట్లతో మళ్ళీ బీజేపీ ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏముల గజేందర్, వడ్ల సాయినాథ్, కుమ్మరి గణేష్, సంజీవ్, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# మర్రిచెట్టు ని దర్శించుకున్న బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి

ముప్కాల్ : మర్రిచెట్టు దేవస్థానాన్ని బోధన్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి సుదర్శన్ రెడ్డి శనివారం దర్శించుకున్నారు. శివరాత్రి సందర్బంగా స్వామి వారికీ ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమం లో ఆయన తో పాటు బాల్కొండ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ముత్యాల సునీల్ కుమార్, తాహార్ బిన్, గడుగు గంగాధర్, విడిసి చైర్మన్ లింగం,పార్టీ అధ్యక్షులు ముత్తెన్న,ముస్కు మోహన్, నర్సింగ్ దాస్, ముస్కు భూమేష్, భూమేష్, రాంరాజు, ప్రవీణ్, ముత్తెన్న,మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.





# ప్రతిఘటన పోరాటయోధుడు కామ్రేడ్ రాయల సుభాష్ చంద్రబోస్

విప్లవ ప్రతిఘటన పోరాటయోధుడు కామ్రేడ్ రాయల సుభాష్ చంద్రబోస్ (రవన్న ) 8 వ వర్ధంతి సందర్భంగా బోధన్ పట్టణం తట్టి కోటలో సీ పీ ఐ (ఎం-ఎల్ ) మాస్ లైన్ (ప్రజాపంథా) పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది.ద ఈ సందర్భంగా సీపీఐ (ఎం-ఎల్ ) మాస్ లైన్ (ప్రజాపంథా) బోధన్ డివిజన్ సహాయ కార్యదర్శి బి. మల్లేష్ మాట్లాడుతూ కామ్రేడ్ రాయల సుభాష్ చంద్రబోస్ అన్న తన విద్యార్థి దశ నుంచి తుది శ్వాస వరకు ప్రతిఘటన పోరాట యోధుడిగా పని చేశారని, సుదీర్ఘ కాలం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కార్యదర్శిగా, కేంద్ర కమిటీ సభ్యుడిగా బాధ్యతలను



నిర్వహించారని గుర్తు చేశారు. ఆయన నిత్యం సిద్ధాంతాల అధ్యయన పరులని, తన జీవితాన్ని తన కోసమే కాకుండా ప్రజల కోసం, అత్యున్నతమైన వర్గ పోరాటాల సిద్ధాంతం కమ్యూనిజం కోసం ధార పోశారన్నారు. ఆయన గడిపిన జీవితం నేటి కమ్యూనిస్టులకు ఆదర్శమన్నారు. ఆయన ఆచరణ,ఆలోచన సదా అనుసరణీయమని, మార్గదర్శకమని కొనియాడారు. ఆయన ఆశయాల సాధనకై కంకణ బద్ధులమై పనిచేయడమే ఆయనకు నిజమైన నివాళులు అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ బోధన్ మండల కార్యదర్శి పడాల శంకర్, ప్రగతిశీల మహిళా సంఘం (POW) పట్టణ కమిటీ అధ్యక్షురాలు బి. నాగమణి, ఏ ఐ పి కే ఎం ఎస్ మండల కార్యదర్శి జి. సీతారాం, సి. హెచ్. గంగారాం, పి పోశెట్టి, బి. శంకర్, రాజు, పి. శంకర్, సుశీల, అరుణ,ఎం. శంకర్, సలీం, మహేష్,రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతిభావంతులకు కరాటే బెల్టులు ప్రధానం




బోధన్,, మార్చి9( ప్రజా జ్యోతి )
ఒకినోవా స్కూల్ ఆఫ్ మార్షల్ ఆర్ట్స్ ఆధ్వర్యంలో శనివారం సాలూర, బోధన్, బిలోలి మండలాలకు చెందిన కరాటే ప్రతిభావంతులకు వారి ప్రతిభను బట్టి బెల్టులను ప్రధానం చేశారు.మహారాష్ట్రలోని సన్ షైన్ ఇంటర్నేషనల్ పాఠశాలలో జరిగిన ఈ కార్యక్రమంలో కరాటే మాస్టర్లు ఖయ్యూం, పల్లవి విద్యార్థులకు బెల్టులను ప్రధానం చేశారు.సాలూర మండలానికి చెందిన రుతిక,రుచిత,సాకేత్, భవ్యశ్రీ, జష్వంత్ గౌడ్, శైలజ లకు ఎల్లో బెల్ట్, తేజస్విని, నితిన్ లకు ఆరేంజ్ బెల్ట్, బోధన్ పట్టణానికి చెందిన సుదీక్ష కు గ్రీన్ బెల్ట్, శుభం కు బ్రౌన్ బెల్ట్ ప్రధానం చేశారు.కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ సత్యనారాయణ, స్థానిక సర్పంచ్ సచిన్, స్థానిక పెద్దలు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## మర్రిచెట్టు దేవస్థానానికి కేజీ వెండి విరాళం



ముప్కాల్ : మర్రి చెట్టు దేవస్థానానికి నిర్మల్ వాస్తవ్యులు చక్రధర్ కేజీ వెండి కిరీటాన్ని విరాళం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమం లో విడిసి చైర్మన్ లింగం,బిఆర్ యస్ మండల అధ్యక్షులు ముస్కు భూమేశ్వర్, మాజీ విడిసి చైర్మన్ విజయ్, అశోక్, శ్రీనివాస్,లింగం, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ రాజరాజేశ్వర ఆలయం వద్ద అన్నదానం



నసురుల్లాబాద్: మార్చి 9, ప్రజా జ్యోతి.
కామారెడ్డి జిల్లా నసురుల్లాబాద్ మండల పరిధిలోని మైలారం గ్రామ శివారులో గల శ్రీ రాజరాజేశ్వరిని ఆలయంలో మహా శివరాత్రి వేడుకలు కొనసాగుతున్నాయి. ఇందులో భాగంగా శనివారం ఆలయ ఆవరణంలో భక్తులకు మహా అన్నదానం ఏర్పాటు చేశారు. దీంతో పాటు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో కుస్తీ పోటీలు నిర్వహించారు. శివరాత్రి పర్వదినం పురస్కరించుకొని శ్రీ రాజరాజేశ్వర ఆలయం వద్ద అన్నదాన కార్యక్రమం మరియు కుస్తీ పోటీలు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయగా మహారాష్ట్ర, కర్ణాటక తో పాటు ఇతర జిల్లాల నుండి మల్లయోధులు ఈ కుస్తీ పోటీలో తలపడ్డారు. దీంతో పాటు ఆలయ పరిసరాల్లో పెద్ద ఎత్తున జాతర నిర్వహించారు. ఈ కార్యక్రమంలో. ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ రామలింగ ఆలయం వద్ద ఘనంగా శివరాత్రి అన్నదానాలు

కోటగిరి, మార్చి 9, ప్రజాజ్యోతి.
కోటగిరి మండల కేంద్రంలో శ్రీరామలింగ శివాలయాల వద్ద శివరాత్రి అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు శివరాత్రి పర్వదినం పురస్కరించుకొని భక్తులు మొక్కులు తీర్చుకుని ఉపవాస దీక్షలు ఉండడంతో ఆలయాల వద్ద శనివారం పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు మండల కేంద్రంలోని రచ్చ గల్లి రాంపూర్ రోడ్డులో గల శ్రీరామలింగ నందీశ్వరాలయంలో శ్రీ వేద హైస్కూల్ ఆధ్వర్యంలో తెల్ల రవికుమార్ అక్షర దంపతులు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు ఆలయంలోని నందీశ్వరునికి శివలింగానికి ప్రత్యేక పూజలు నిర్వహించారు అతి పురాతనమైన భూమి నుంచి బయలుపడ్డ నందీశ్వరునికి శివలింగానికి పూజలు చేసి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు మండల కేంద్రంలోని పోచారం కాలనీలో అభయ బసవేశ్వరాలయంలో శ్రీ వేద హైస్కూల్ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు అభిషేక కార్యక్రమాలను శనివారం ఉదయం నిర్వహించారు ఆలయ కమిటీ రామరాజు యూత్ ఆధ్వర్యంలో



ఏర్పాటుచేసిన అన్నదాన కార్యక్రమాలలో పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో కోటగిరి శ్రీ రామలింగ నందీశ్వర ఆలయం కమిటీ సభ్యులు నల్ల సాయిలు, నర్సింలు, శివరాజా బాన్సువాడ సాయిలు, జంగిడి పోశెట్టి, కప్ప సాయిలు, దుబాస్ మహేష్, కప్ప ముట్ట సాయిలు, సోమా రవి, పెంటరాజు, కప్ప సంతోష్, అభయ బసవేశ్వర ఆలయం కమిటీ సభ్యులు సుదీప్ కుమార్, రామరాజు, యూత్ సభ్యులు హంగార్గ శ్రీకాంత్ ,వన్నె రాజు, సంతోష్, భీమ్రావు, దామరంచ, హనుమాన్లు, ముత్యం, రాజు, అశోక్, మారుతి, దత్తు, గంగాధర్, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ వివేకానంద పాఠశాలలో వార్షికోత్సవ సంబరాలు

**అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు.**



కోటగిరి, మార్చి 9, ప్రజాజ్యోతి.
కోటగిరి మండల కేంద్రంలోని శ్రీ వివేకానంద పాఠశాల వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మండల విద్యాధికారి నాగనాథ్, కొత్తపల్లి సహకార సంఘం అధ్యక్షులు డాక్టర్ సునీల్ కుమార్ దంపతులు, రిటైర్డ్ సోల్జర్ సంజు కుమార్, రిటైర్డ్ ప్రభుత్వ ఉపాధ్యాయులు ప్రభాకర్ కులకర్ణి, వ్యక్తిత్వ వికాస నిపుణులు విద్యావికాస్ ఇంటర్మీడియట్ కళాశాల నిర్వాహకులు ఎన్ఎస్ఎస్ కల్నల్ వై. శ్రీనివాసరావు, కోటగిరి సహకార సంఘం అధ్యక్షులు కూచి శ్రీనివాస్ సిద్దు, అభయహస్తం ఫౌండేషన్ నిర్వాహకులు బర్లమధుకర్ హాజరయ్యారు. వార్షికోత్సవంలో పిల్లలు సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతగానో అలరించాయి,అంతర్జాతీయ స్థాయిలో కరాటాలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ఘనంగా సన్మానించారు,ముఖ్య ఆహ్వానితులు వారి వారి సందేశాలను వివేకానంద పాఠశాలలో చదువుకున్న విద్యార్థులు ఉన్నత ఎంతో ఉన్నత స్థానంలో ఉన్నారని, ఇది కాక రామకృష్ణ మఠం ద్వారా చేస్తున్న సేవలు అమోఘమని వారు కొనియాడారు.మండల విద్యాధికారి నాగనాథ్ మాట్లాడుతూ పిల్లలు ఎలాంటి భయం కాకుండా స్వామి వివేకానందుడు నేర్పిన బాటలో నడవాలని, ఇంతటి మహోన్నత కార్యక్రమాలు నిర్వహించినందుకు పాఠశాల యాజమాన్యానికి ఆయన కృతజ్ఞతలు తెలుపుతూ, పదో తరగతి విద్యార్థులు జిల్లా స్థాయిలో మంచిర్యాంకు సాధించాలని ఆయన విద్యార్థిని విద్యార్థులకు సూచించారు. తదానంతరం ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులకు పాఠశాల యాజమాన్య సన్మానం చేశారు. అనంతరం కార్యక్రమానికి విచ్చేసిన పత్రిక విలేకరులకు పెద్దల చేతుల మీదుగా వివేకానంద ధ్యానియోగ పుస్తకాలను అందజేశారు, పాఠశాలకరస్పాండెంట్ రజిని శ్రీనివాసరావు, విలేకరుల సమక్షంలో విద్యార్థినీ విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు పెన్నులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల పిల్లల తల్లిదండ్రులు ప్రముఖులు పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా సిద్దేశ్వర స్వామి ఆలయంలో వేడుకలు

సిరికొండ, మార్చి 9 (ప్రజా జ్యోతి) శ్రీనివాస్ మండలంలోని కొండూరు గ్రామంలో గల సిద్దేశ్వర స్వామి ఆలయంలో మహాశివరాత్రి వేడుకలు ఘనంగా నిర్వహించారు ముందుగా స్వామివారి పల్లకిని గ్రామంలో ప్రధాన వీధుల



గుండా మూలవిరాటుతో ఊరేగించారు భక్తులు మంగళహారతులతో స్వాగతాలు పలుకుతూ స్వామి వారిని దర్శించుకున్నారు కార్యక్రమంలో బండి నరేష్ గ్రామ భక్తులు పాల్గొన్నారు.

## రావన్న ఆశయ సాధనకు కృషి చేయాలి

రెంజల్ ప్రజా జ్యోతి మార్చ్ 09 :
భూమికోసం భుక్తి కోసం పేద ప్రజల విముక్తి కోసం సమాజం లక్ష్యంగా భారత విప్లవద్యమాన్ని చేపట్టిన కామ్రేడ్ రాయల సుభాష్ చంద్రబోస్ రవన్న ఆశయ సాధనలో కృషి చేయాలని రాష్ట్ర కమిటీ సభ్యులు నరేందర్ అన్నారు. శనివారం బ్రింజాల్ మండలంలోని బూర్గం గ్రామంలో వర్ధంతి సభ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... కామ్రేడ్లు వారి జీవితాలను అజ్ఞాత జీవితాలను సంవత్సరాలపాటు గడుపుతూ భారత విప్లవ ఉద్యమానికి పోరాడారని అన్నారు. విప్లవోద్యమానికి, ప్రజా ఉద్యమాలకు, ప్రజా పందా కు తీరని నష్టం అయినప్పటికీ వారి పోరాట స్ఫూర్తిని తీసుకొని ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు ఆశయ సాధనలో భాగస్వామ్యం కావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బోధన్ డివిజన్ కార్యదర్శి రాజేశ్వర్, నాగన్న, పార్వతి రాజేశ్వర్, షేక్ నసీర్ వడ్డెన్న, పోశెట్టి, సాయి రెడ్డి, రవి, సాయిలు, అహ్మద్ బీడీ కార్మికురాలు తదితరులు ఉన్నారు.



## జహీరాబాద్ ఎంపీ సీట్ సురేష్ షెట్కర్ కాంగ్రెస్ పార్టీ నుండి టిక్కెట్ రావడం పై హర్షం వ్యక్తం చేశారు.



కోటగిరి, మార్చి 9, ప్రజా జ్యోతి.
కోటగిరి మండలం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జహీరాబాద్ ఎంపీ పార్లమెంటు స్థానానికి కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఎంపీ సురేష్ కుమార్ షిట్ కార్ కి ఎంపీ టికెట్ ఖరారు కావడంతో శనివారం విలేకరుల సమావేశంలో ఉమ్మడి మండలాల పార్టీ నాయకులు హర్షం వ్యక్తం చేశారు ఈ సందర్భంగా మాట్లాడుతూ జహీరాబాద్ ఎంపీగా సురేష్ షట్కార్ కార్ వారికి ఉమ్మడి మండలాలలో ప్రతి కాలనీ గ్రామాల నుండి భారీ మెజార్టీతో గెలిపిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కోటగిరి మండల అధ్యక్షులు షాహిద్ హుస్సేన్ , ఎంపీటీసీ కొట్టం మనోహర్, గంగాధర్ దేశాయి, బస్వాపూర్ శివరాజ్ దేశాయ్, శివ రాజశేఖర్, కోటగిరి విలేజ్ ప్రెసిడెంట్ ఆయుబ్, కప్ప గణేష్, ఏతొండ అబ్బయ్య, ఆనంద్, వేణు, ఆనంద్ , పార్టీ కార్యకర్తలు సయ్యద్ అహ్మద్, పాల్గొనడం జరిగింది ప్రతి ఒక్కరు కార్యకర్తలు మరియు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొనడం జరిగింది.

## వైభవంగా ప్రారంభమైన రథోత్సవం



బోధన్‌లో ఘనంగా ప్రారంభమైన రథోత్సవం శివరాత్రి సందర్భంగా నిన్న ఆలయంలో పూజలు అందుకున్న స్వామివారిని ఈరోజు పురవీధులలో ఊరేగించారు ఈ రథోత్సవాన్ని బోధన్ మున్సిపల్ చైర్ పర్సన్ తూము పద్మ ప్రారంభించారు రథంలో స్వామి వారిని పట్టణ పురవీధులు గుండా భక్తులకు దర్శనం ఇవ్వనున్నారు ఈరోజు ఉత్సవానికి పోలీసులు భారీగా బందోబస్తు ఏర్పాటు చేశారు ఎటువంటి సంఘటన జరగకుండా స్పెషల్ పార్టీ పోలీసులతో బందోబస్తు ఏర్పాటు చేశామని బోధన్ ఏసీబీ శ్రీనివాస్ వెల్లడించారు ఈరోజు కార్యక్రమంలో పట్టణ ప్రముఖులు అధికారులు పాల్గొన్నారు.

## శివాలయాల వద్ద అన్నదాన కార్యక్రమాలు

రెంజల్ ప్రజా జ్యోతి మార్చ్ 09 :
మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకున శివాలయాల వద్ద అన్నదాన కార్యక్రమాలను ఆలయ కమిటీ మరియు గ్రామ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో శనివారం ఘనంగా చేపట్టారు. మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని ఉపవాస దీక్షలతో భక్తులు భక్తిశ్రద్ధలతో పూజా కార్యక్రమాలను నిర్వహిస్తూ ఉదయం నుండి శివాలయంలో లింగోద్భర శివునికి పంచామృతం అభిషేకలను చేపట్టారు. శివాలయంలో మహా శివ లింగానికి అన్నంతో శివరూపాన్ని ఏర్పాటు చేసి, భక్తుల సౌకర్యార్థం మేరకు అన్న ప్రసాదాల వితరణ కార్యక్రమాలను చేపట్టారు. ఆలయాల వద్ద భక్తుల సౌకర్యార్థం మేరకు త్రాగునీటి వసతి భోజనాలను కమిటీ ఆలయ కమిటీ ఆధ్వర్యంలో చేపట్టారు. ఈ కార్యక్రమంలో మహిళలు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

